లోకమంతా పండు వెన్నెలలో మునిగి తేలుతున్నది. ఆ వెన్నెట్లో మిసమిస లాడుతున్నది గంగానది. అందులో తమ ప్రతిబింబాలు చూసుకుని మురిసిపోతున్నవి తారకలు, మనసిగ్గుతో ఇదంతా మబ్బు మాటున అప్పుడప్పుడు దాగుకుని గమనిస్తున్న చంద్రుడు నవ్వుకుంటున్నాడు.

బ్రిడ్జి మీద, నిండుగర్భిణిలా నెమ్మదిగా బరువుగా సాగిపోతూంది రైలుబండి.

నేను ఎక్కిన పెట్టెలో అందరూ కొకరి కొకరు ఆనుకుని కూర్చుని, కునికిపాట్లు పడుతున్నారు ప్రయాణీకులు. తల్లులు పసిపిల్లలను ఒడిలో వేసి జోకొట్టి నిద్ర పుచ్చుతున్నారు.

అంతవరకు సమయంకోసం వేచివున్న నేను కూర్చున్న చోటునుంచి లేచాను. తలుపు దగ్గరికెళ్లి, తొడుక్కున్న పాంట్ జేబు లోంచి రివాల్వర్ తీశాను.

కొంతమంది నను చూసీచూడటంతోటే బెదిరిపోయి కళ్లు మూసుకుని నిద్రపోతు





# లాభమా ?

ఉద్యోగంకోసం చెన్నపట్నం రోడ్లను అరగదీస్తు తిరుగుతున్న రాజాకు, ఒక రోజున ఆపద్బాంధవుడులా మిత్రుడు చంద్రం తటస్థపడి ప్రశ్నలవర్షం కురిపించాడు.

"వారం రోజులయిందిరా" వచ్చి, "సత్రం భోజనం మఠం నిద్రాను. ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నంలో వున్నాను"... "అయితే ఇంతకీ ఇక్కడ నువ్వేం చేస్తున్నటూ" అన్నాడు రాజా.

"నేనా, నేనిక్కడ సెంట్రల్ ఎక్సైజ్‌లో పనిచేస్తున్నారా. సంవత్సరమున్నరయింది ఇందులో చేరి"...ముందర "రూం కెళ్దాంపద అన్నాడు" చంద్రం.

"ఏం ఫామిలీ పెట్టలేదా" అన్నాడు రాజా.

"లేదురా ఇల్లు దొరకలేదు. ఇల్లు దొరికితే పెడదామనుకుంటున్నా".

ఇలా మాట్లాడుకుంటూనే రూం చేరుకున్నారు. ఆ రాత్రి భోంచేసి సెకండ్ షోకు వెళ్ళి 2 గంటలకు రూం చేరుకున్నారు.

మర్నాడు ఉదయం ఇద్దరూ కలిసి భోంచేశారు. చంద్రం ఆఫీసుకు వెళ్ళాడు. రాజా రూముకువచ్చి, కులాసాగా [illegible] తెలుగు పత్రికలన్నీ పోగు చేశాడు.

సాయంత్రం చంద్రం ఆఫీసునుంచి రాగానే ఇద్దరూ కలిసి కాఫీ త్రాగి [illegible].

"రాజా నీవు ఎన్నాళ్ళున్నా బాధ లేదు" నువ్వేం విచారించవద్దు! ఒక ఆప్త మిత్రునికి సహాయం చేయగలుగుతున్నానని సంతోషంగా వుంది. మా హోటల్లో చెప్పాను. నీ యిష్టమొచ్చినప్పుడెళ్ళి కాఫీ త్రాగు, భోంచెయ్యి. నువ్వు నీ స్వంతం కానిదేదీ ఖర్చుపెట్టనవసరం లేదు." అన్నాడు చంద్రం.

* * *

"పోస్ట్" అన్న కేకతో ఉలిక్కిపడి లేచి పోస్టుమేన్ ఇచ్చిన కవరు విప్పుతున్నాడు చంద్రం.

'జి. వి. రాజా' అని సుందరంగా చెక్కి వున్నాయి అక్షరాలు. క్రింద "సుశీల" అని ఉంది.

రాజా ఎక్కడికో వెళ్ళాడు పొద్దుటే. దాన్ని చూసేసరికి చింతబుద్ధయింది చంద్రానికి. సాహసించి తెరిచాడు. ఆ ఉత్తరం క్రింద నుండి పైకి పదిసార్లు అక్షరంపొల్లుపోకుండా చదువుకున్నాడు. చదివి దాన్ని జేబులో దాచుకున్నాడు.

## సి. వి. రావు

అది రాజాదని ఆలోచన రాగానే భయం వేసింది. "ఇది రాజాకి తెలిస్తే ఇంకేమైనా ఉందా...పనిమల్లె గదికి తీసుకువచ్చి చేసేది ఇదా అని ఎంతో బాధపడతాడు. బాగా ఆలోచించుకుని క్షమించమని ప్రార్థించుపడదామనుకున్నాడు చంద్రం. కాని అలా చేయలేక, భయపడి ఊరుకున్నాడు ఏమైతే అయిందని."

* * *

"ఇంకా సుశీలదగ్గర్నుంచి ఉత్తరంరాలేదేందుచేతో" అని ఆలోచిస్తున్న రాజా 'పోస్ట్' అన్న కేకతో ఉలిక్కిపడి ఉత్సాహంగా లేచాడు. ఉత్తరం తీసుకోవటంతోనే అతనిముఖాన్ని విచారం అలుముకుంది.

'ఆ అక్షరాలు చూచేసరికి దాన్ని చించాలనుకున్నాడు రాజా.'

'తరువాత దాని పర్యవసానం ఆలోచించేస్థితిలో లేడు.'

అది చంద్రం భార్య 'లీల' దగ్గర్నుంచి వచ్చింది.

ఒకటికి పదిసార్లు చదువుకున్నాడు. అదో ఎంత బాగుంది. అలాంటి ఉత్తరం తను జన్మలో చూడగలడా ... అందుకని దాన్ని తను దాచుకోవాలనుకున్నాడు.

"కాని ఇది చంద్రానికి తెలిస్తే ఇంకేమయినా ఉందా...

"ఇన్నాళ్ళనుంచి తన్ను పోషిస్తూ ఎంతో అభిమానంతో తన్ను కానీ కూడ ఖర్చుపెట్టనివ్వకుండా చూస్తున్న చంద్రానికింత ద్రోహం తలపెట్టినట్లు తెలిస్తే ఇంకేమైనా ఉందా?"

ఇలా ఆలోచనలు వచ్చేసరికి దాన్ని చెప్పేసి క్షమించమని ప్రార్థించుపడదా లనుకున్నాడు."

* * *

ఆ సాయంత్రం చంద్రం ఆఫీసునుంచి వస్తూనే 'రాజా నీతో ముఖ్యవిషయం చెప్పాలనుకుంటున్నా. అలా హోటలుకు పోదాం పద' అన్నాడు.

ఇద్దరూ హోటల్లో ఒక రూంలో కూర్చున్నారు.

"రాజా నువ్వు నన్ను క్షమించాలిరా. తప్పకుండా క్షమిస్తావంటే ఒక విషయం చెప్తా..."ఒకరోజున నువ్వులేని టైములో నీ 'మిసెస్' దగ్గర్నుంచి ఒక ఉత్తరం వచ్చింది.

"దాన్ని చూడగానే చింతబుద్ధయింది."

దాన్ని చించి చదివా. అలాంటి ఉత్తరం ఈ జన్మలో నేను చూడలేనని దాన్ని దాచుకోవాలనుకున్నా. అయినా నీకు చెప్పకుండా నీ ఎదుట నిలబటానికి మొహం చెల్లలేదు ఇదిగో ఉత్తరం...నన్ను క్షమించు రాజా, క్షమించు" అంటూ ఉత్తరం రాజాకిచ్చాడు చంద్రం.

"చంద్రం నువ్వుకూడా" అంటూ రాజా ఏదో చెప్పబోయేంతలో—

"రాజా, నువ్వేంకేం చెప్పకురా. నన్ను క్షమించావను చాలు" అన్నాడు చంద్రం.

తను చేసినపని చెప్పటానికి నోరు తెరచిన రాజా అలాగే ఉండిపోయాడు. ★

## శిక్ష

...న్నట్లు నటించసాగారు.

"అందరూ మీమీ నగలూ, డబ్బూ యిలా తెండి" అని గద్దించాడు. నాకంతా విని, [illegible] అందరూ ఉలిక్కిపడ్డారు.

"చేతిలోని రివాల్వర్ దీపపుకాంతిలో మిలమిల మెరిసిపోతూంది.

అనుకోకుండా జరిగిన ఈ ఉపద్రవానికి అంతా విస్తుపోతున్నారు. గాభరా పడుతున్నా[illegible] విచారిస్తున్నారు. మనసులో మొయ్యిదేవతలకు మొక్కుకుంటున్నారు.

"ఊ! ఆలస్యం చెయ్యకండి. లేకుంటే ఒక్కొక్కర్ని కాల్చేస్తాను" అన్నాడు కర్కశంగా.

అందరూ గడగడలాడిపోయారు.

స్త్రీలు కొందరు నగలు చేతపట్టుకుని, యిద్దామా వద్దా అని సంకోచపడుతున్నారు. మరికొంతమంది మెడమీద చేతులు వేసి, నగలు తీయకుండానే, తీస్తున్నట్టు నటిస్తున్నారు.

ప్రతి ఒక్కరి చేష్టలూ కనిపెడుతూనే ఉన్నాను.

కొంతమంది మగవాళ్లు పర్సులు తీసి వణుకుతున్న చేతులతో బల్లమీద పెట్టారు. మరికొందరు ఎటో చూస్తూ ఆలోచిస్తున్నారు. పసిపిల్లలు ఏడుపు లంకించుకున్నారు.

"పోండి. లేండి. త్వరగా!"

నా కర్తవ్యంతో అందరూ మళ్ళా ఈ లోకం లోకి వచ్చారు. వాళ్ళు ఇచ్చిన వస్తువులనూ, నగలనూ, కోటుజేబుల్లోనూ, పాంట్ జేబుల్లోనూ, లోపలి చొక్కా జేబులోనూ కూరాను.

"కిటికీలు మూసెయ్యండి."

కిటికీ తలుపులు వెంటనే దింపివేయబడినాయి.

"హాఁ." అని విషపునవ్వు నవ్వాను.

ఇంకో—

అందరూ భయంభయంగా నాకేసి చూస్తున్నారు. పిల్లలు కూడా భయంతో తల్లుల వొళ్ళలో తలలు దాచుకుంటున్నారు.

ఒక స్త్రీ నావంక అదేపనిగా చూస్తోంది. ఆమెకు పాతికేళ్ళుంటాయి.

ఆమె కళ్ళు కన్నీళ్ళతో నీలాలలా మెరుస్తున్నాయి. ఆమె వొడిలోని పసిపాప 'క్యా' 'క్యా' మంటున్నాడు.

ఎందుకో చెప్పలేను — ఆమెను చూసి జాలి కలిగింది. కసాయివాడిలాంటి నాకు అంతవరకు 'జాలి' అనే పదానికి అర్థమే తెలియదు.

నాలో తిరుగుబాటు ప్రారంభించింది.

దయా, దాక్షిణ్యాలంటే ఎరగని నేను యిలా ప్రవర్తించడం ఆశ్చర్యకరమైన విషయమే.

ఆమెలోని ఏ దివ్యతేజస్సో నన్ను కట్టివేసింది.

ఆమె ప్రక్కని మగవాళ్ళెవరూ లేరు... ఒంటరిగా ప్రయాణం చేస్తున్నదనుకుంటాను.

"ఒక్కసారి యిలా రండి" అన్నాను.

పెదాలు వణవణ వొణుకుతున్నాయి మిగిలిన వాళ్ళకు ఆమెను నేను బలవంతం చేస్తానేమో, ఏం చేస్తానో అనుకుంటున్నారు, పిరికివాళ్ళు!

ఆమె వణుకుతూ వచ్చింది.

"భయంలేదు. మిమ్మల్నేం చెయ్యను."

బెరుకుబెరుకుగా నావంక చూస్తూ నిల్చుంది. పసిపిల్లాడిని బుజం వేసుకుని, అరచేతులో అదుము వేసుకుంటూ వచ్చింది.

"మీవాళ్ళెవరూ మీతో రావటంలేదా?"

"లేరు."

"ఎక్కడినుంచీ వస్తున్నారు?"

"ఎందుకూ?"

"ఊరికే అడుగుతున్నా."

సమాధానం చెప్పటానికి తటపటాయించింది.

"చెప్పండి."

"విజయవాడ."

"ఎంతవరకు వెళుతున్నారు?"

"విశాఖపట్నం."

## బీమాలోకం

ఇన్స్యూరెన్స్ ఏజంటు ఒకాయన ఒక జగమొండిని ఎలా అయినా ఇన్స్యూర్ చేయించాలని పట్టుదలగా పూటల్లా నచ్చచెప్పి "ఇంకా ఏమిటి అభ్యంతరం?" అన్నాడు.

"మాటండీ! బ్రతికున్నన్నాళ్ళూ డబ్బులేక చచ్చి చచ్చిన తర్వాత అనుభవించమంటారేమిటండీ? బతుకన్న చావు ఖరీదా? ఇదెక్కడయినా వుందా?" అన్నాడు ఆ జగమొండి.

వెంటనే ఆ ఏజంటు "అయ్యా మీ పెద్దలకో నమస్కారం. మీ సందేహాలన్నా ఇన్స్యూర్ చేసుకోండి" అని చక్కాబోయాడు.

"మీ పేరు......?"

మళ్ళా సంకోచించింది.

"చెప్పండి మీకేం భయంలేదు. నేను మీ అన్నయ్య ననుకోండి."

ఆమె నా చివరి మాటలకు తీక్షణంగా చూసింది.

"నా అన్నయ్య మీ అంతటి నీచుడు కాదు."

ఆ మాట బల్లెంలా నా హృదయానికి గుచ్చుకుంది. నా హృదయం ఆక్రోశించింది. ఏ పరిస్థితులలో ఈ వృత్తి స్వీకరించానో ఆమెకు చెప్పాలనుకున్నాను. కాని అది సమయం కాదు.

"పేరు చెప్పారు కారు"

తలదించుకుని, మెల్లగా నాకుమాత్రం వినపడేలా చెప్పింది.

"న—ళి—ని."

ఎంత చక్కటి పేరు!

ఆ పేరు తలచుకుంటే, పూర్వస్మృతులు ఏవో మనసులో మెదిలాయి.

"భర్త పేరు?"

"కమలాకరం."

ఇంకో ఏదో అడగబోయాను.

రాజమండ్రిలో రైలు ఆగబోతోంది.

చటుక్కున తలుపు తెరుచుకుని, నడుస్తున్న రైలులోంచి బయటకు గెంతాను.

దీంట్లో ఎవరికీ కనిపించకుండా పొంచి మా ముఠా, మా కార్యాలయం చేరుకున్నాను.

* * *

"హల్లో! కమిన్, కమిన్! ఒకటా, రెండా?" అన్నాడు లోపల కుర్చీలో కూచుని సాకోనం ఎగురవేస్తున్న మా ముఠా నాయకుడు.

"లెక్క పెట్టలేదు బాస్! ఐనా, అలా తప్పకుండా ఉంటాయి." (నా ముఠా భాషలో ఒకటి అంటే వెయ్యి రూపాయలని—)

"గుడ్! గుడ్!!"

తెచ్చిన వాటిని బల్లమీద పెట్టాను.

"శభాష్! ఇదుగో పారితోషికం" అని వెయ్యి రూపాయల కట్టలు రెండు నాముందు పడేశాడు. వాటిని జేబులో పెట్టుకుని, విస్కీ సీసా అందుకున్నాను. వరసగా నాలుగైదు గ్లాసులు తాగాను.

కళ్ళు భగభగ మండుతున్నాయి. తూలుతూ వెళ్ళి, అక్కడే వున్న ఒక బల్లమీద పడుకున్నాను.

* * *

మానవుని జీవితం ఒక విచిత్రమైన నవల వంటిది. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. అయినా అందరూ భవిష్యత్తును గూర్చి ఊహలు కంటూనే ఉంటారు.

నేను చిన్నప్పుడు చాల గారాబంగా పెరిగాను. చదువు సంధ్యలు వొంటబట్టలేదు. 'ఆలాయి వెధవ' అని మా నాన్నగారు అంటుండేవారు. నాన్నగారు మా తండ్రి "వెధవకు నాడే తెలిసి వస్తుంది" అని ఊరుకునేవారు. అమ్మమాత్రం దగ్గరకు తీసుకోవటం లేదని అప్పుడప్పుడు బాధపడుతుండేది. నేను ఎవరి మాటా వినేవాణ్ణి కాను.

నాన్నగారు పోయేనాటికి నాకు పద్నాలుగేళ్ళు. ఆ సంవత్సరమే అమ్మ కూడా ఆడపిల్లను ప్రసవించి చనిపోయింది. నాకు ఇక దిక్కెవరూ లేరని విచారిస్తున్న సమయంలో, దూరపు బంధువు ఒక ముసలమ్మగారు ఇద్దరినీ చేరదీసి, పెంచారు. నేను పది వరకు చదివి ఉద్యోగానికి ప్రయత్నం చేశాను. కాని ప్రతిచోటా మహా బి.ఏ., ఎం.ఏ. చదివినవాళ్ళకే దిక్కులేదు, ఏ చదువూ లేని నీకు ఉద్యోగం ఎవరిస్తారోయ్? అని హేళన చేశారు. విరక్తి కలిగి యింటినుంచి పారిపోయాను.

టిక్కెట్ లేకుండానే రాజమండ్రిదాకా ప్రయాణం చేశాను. అక్కడ టిక్కెట్ కలెక్టరు దింపేశాడు.

విధిలో వికారించి ఇలా తిరుగుతున్న సమయంలో ఇప్పటి మా 'బాస్' (పేరు చెప్పను)తో పరిచయం కలిగింది. అప్పటి

నుంచి దోపిడి వృత్తి చేస్తున్నాను. ఒకసారి ఒక నెక్లెస్ కొని 'బల్లాయి' పేరిట విశాఖపట్నం పంపాను, దానిమీద ఆమె పేరు చెక్కించి.

రెండూ, మూడు నెలల అనంతరం డబ్బు మనియార్డరు పంపితే, తిరిగి వచ్చేసింది. అప్పటినుంచీ నా చెల్లెలి జాడ తెలియలేదు.

రాత్రి రైలులో తటస్థపడిన వళిని నా చెల్లెల్ని గుర్తుకు తెచ్చింది. ఆమెకు కూడ ఇప్పుడింతే వయస్సుంటుంది.. ఆమె పేరు కూడ వళినే! కాని—ఆమె వివాహిత కాదు: వివాహమైతే నాకు తెలియదా?

రాత్రి వళిని అన్నమాటలు నన్నింక బాధిస్తున్నాయి.

"నా అన్నయ్య మీ అంత నీచుడు కాదు..."

నేను నీచుడినా?

కాదు. నేను నీచుణ్ణి కాను. ఇక నుంచి నీచుణ్ణి కాబోను.

ఈ రోజు నుంచీ ఈ వృత్తికి స్వస్తి చెపుతాను. మంచివాడుగా పేరు సంపాదించుకుంటాను. నా హృదయం మార్చిన 'ఆమె' జ్ఞానకర్త్రి. ఆమె దగ్గరనుంచి లాక్కున్న నెక్లెసును భద్రపరుస్తాను.

'బాస్' ను కలుసుకున్నాను.

"బాస్! నాకు ఈ డబ్బొద్దు. దీనికి బదులు మీ దగ్గరున్న ఒక నెక్లెస్ కావాలి."

"సరే. తీసుకో."

ఆ నెక్లెసును గుప్పెట్లో తీసుకున్నాను. అటుఇటు తిప్పిచూశాను. ఒక ప్రక్కన 'వళిని' అని చెక్కివుంది.

భగవాన్!

# శిక్ష

ఎంత అన్యాయం జరిగిపోయింది!

నువ్వు నన్ను క్షమిస్తావా?

ఆమె నా చెల్లెలే!!

చెల్లెలికి కానుకగా ఇచ్చిన వస్తువును దొంగిలించిన ఈ మహాపాపికి 'శిక్ష' ఉంటుందా?

తోబుట్టువుని గుర్తించుకోలేక పోయిన మూర్ఖుణ్ణి!

ఆమె భర్త వస్తువులు పోయినందుకు ఆమెనెంత హింసిస్తాడో?

"ఓ భగవాన్! నేను చేసిన ఈ పాతకానికి శిక్ష ఏమిటి? నన్నే విధంగా శిక్షిస్తావో శిక్షించు.

హృదయములో అగ్నిపర్వతంలో లావా పొంగుతోంది. ఆవేదనను తట్టుకోలేక వలవల ఏడ్చాను.

"ఏమిటిది? ఎందుకిలా ఏడుస్తున్నావు?"

జరిగినదంతా చెప్పాను 'బాస్' కు.

"జరిగిందేదో జరిగిపోయింది. విచారించి ఏం లాభం?"

"నేను ఇకమీదట ఈ పని చెయ్యదలచుకోలేదు బాస్! ఇంతవరకు మీరు నాకు చేసిన సహాయాన్ని జీవితాంతం మర్చిపోలేను. ఇకమీదట నేనూ సంఘంలో ఒక వ్యక్తిగా బతకదలచుకున్నాను. నా చెల్లెలి సంగతేమిటి."

బాస్ నవ్వాడు.

"నీ ఇష్టం వచ్చినట్టు చెయ్యి. కాని ఒక వ్యక్తిగా నువ్వు సంఘంలో ఒక హంతకుడిగా బతికి దంచుకుని ఆ దారిగా నా గురువు వచ్చా నన్ను సంగతి గుర్తుంచుకో. నీకిష్టం నాకు అక్కర్లేదు. ఈ డబ్బు కూడా నీ దగ్గరే వుంచు." అని నోట్ల కట్టలు రెండూ నా చేతిలో ఉంచాడు.

"కృతజ్ఞుణ్ణి. విశాఖపట్నం వెళ్ళి వళిని ఎక్కడుందో కనుక్కుని, ఆమెని కలుసుకుంటాను. ఆమెను క్షమాపణ కోరుకున్నాక, నేను చనిపోయినా పరవాలేదు."

సెలవు తీసుకుని, ఆ రాత్రే రైలెక్కాను.

ఆ రైలులోనే నిన్న రాత్రి దోపిడీ చేశాను... నిన్నటికి, ఈనాటికి నాలో ఎంత మార్పు!

కాని రైలు మాత్రం మారలేదు, మామూలుగా కూతపెట్టుకుంటూ నిశీథంలో ప్రయాణం చేస్తోంది...... ★

హోటల్లో 'టీ' తాగాను 13 నయాపైసల బిల్లు ఇచ్చాడు. కౌంటర్ దగ్గర బిల్లు ఒక రెండణాలబిళ్ళ ఇచ్చి పోబోతూండగా హోటలువాడు పిలిచాడు. 'సార్. బిల్లు 13 నయాపైసలు. మీరు బేడే ఇచ్చారు' అన్నాడు. ఏమీ ఆలోచించకుండా నేను ఇంకో అణా కాసు తీసి బల్లమీద పెట్టాను. అంతనూ అంతకన్నా ఆలోచించకుండా 19 న. పై. (మూడణాల కంటేగా) లలో 13 మినహాయించుకుని 6 పైసలు ఇవ్వబోయి సమాయించుకుని, ఇచ్చినవాడు సిగ్గుతో.

—ఎస్. వెంకయ్య, హైదరాబాదు.

* * *

డాక్టర్: (రోగిని పరీక్షించి) మరేం లేదండీ, ప్రతిరోజు తెల్లవారుఝామున రెండు కోడిగుడ్లు తింటే ఈ రోగం కుదురుతుంది.

రోగి: ప్రతిరోజూ మూడు తినడం నాకు అలవాటేనండీ

—అల్పి రఘురామ రెడ్డి, మద్రాస్.




తి... గమనించును ఒక ప్రాశ్నను అన్వయింపవలెను